13. మహాత్ముడు

Class :- III Subject :- Telugu

Name :-

## I. కింది పేరాను చదవండి.

గాంధీజీ తన పనులను తానే చేసుకొనేవాడు. ఆశ్రమంలో ఉంటూ పరిసరాలను తానే శుభ్రం చేసేవాడు. తన బట్టలకు కావలసిన నూలును తానే వడికేవాడు. తన బట్టలను తానే ఉతుక్కునేవాడు. బ్రిటిష్ వారు మన దేశాన్ని పాలించడం చూసి స్వాతంత్ర్యం కోసం కృషి చేశాడు. పోరాటంలో నాయకులను, ప్రజలందరినీ ఒకే తాటిమీద నడిపించాడు. గాంధీజీకి ఆయన భార్య కస్తూరిబాయి చేదోడువాదోడుగా ఉండేది. స్వాతంత్ర్య పోరాటంలో ఆయనకు సహకరించింది. గాంధీజీ అంటరానితనం మహాపాపం అన్నాడు. మానవులందరూ ఒకటేనన్నాడు. అందరికీ మేలు జరగాలని కోరుకున్నాడు. సత్యం, అహింస, ఆత్మవిశ్వాసం, ధైర్యం, పట్టుదల అన్నవి గాంధీని గొప్ప నాయకుడిని చేశాయి. అందువల్లనే ఆయన మహాత్ముడు అని పేరుపొందాడు.

## కింది పదాలను జరుపుతూ ఇచ్చిన బాక్స్ లలో ఉంచండి.

స్వాతంత్ర్యం    మానవులందరూ    అంటరానితనం

కస్తూరిబాయి    మహాత్ముడు

1.గాంధీజీ భార్య ______

2.గాంధీజీ మన దేశ ______ కోసం కృషి చేశాడు.

3.గాంధీజీ ______ మహాపాపం అన్నాడు.

4.గాంధీజీ ______ అని పేరు పొందాడు.

5.గాంధీజీ ______ ఒకటేనన్నాడు.

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.



LIVEWORKSHEETS